# ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరెషన్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం వివిధ అడ్వాన్స్ లు మరియు అప్పులు మంజూరు చేస్తు ంది వాటిలో గృహ నిర్మాణ, స్థలం కొనుగోలు అడ్వాన్స్, మోటర్ కార్ అడ్వాన్స్, కంప్యూటర్ అడ్వాన్స్, వివాహ అడ్వాన్స్, మొదలగునవి కలవు. వాటి మంజూరు విధివిధానాలు పరిశీలిద్దా ం

www.apteachers.in వారిచే తెలుగు లో మీ కోసం అందించబడుతుంది"

## Reference GO's:

- GO.175- All Types of Advances as per Revised Pay Scales 2010
- G0. 174- House Building Advance as RPS 2010

## గృహ నిర్మాణ అడ్వాన్స్:

ఈ అడ్వాన్స్ ఇంటి స్థలం/ గృహ నిర్మాణం / గృహం కొనుగోలు / ఇంటి స్థలం కొని ఇల్లు నిర్మించుకోవడానికి/ గృహ మరమ్మత్తు లు నిమిత్తం మంజూరు చెయ్యబడుతుంది

**అర్హత :** 8 సం. ల సర్వీసు కలిగిన రెగ్యులర్ ఉద్యోగులు అర్హులు. భార్య భర్తలు ఇరువురు ఉద్యోగులు ఐతే ఒకరు మాత్రామే అర్హులు. గతం లో ఇంటి స్థలం కొనుగోలు / గృహ నిర్మాణం నకు ఋణం పొందని వారు, ఉద్యోగి పేరు మీద / భార్య / మైనరు పిల్లల పేరు మీద ఇల్లు లేని వారు అర్హులు.

## అడ్వాన్సు గా మంజూరు అయ్యే మొత్తం:

గృహ నిర్మాణం / గృహం కొనుగోలు నిమిత్తం మూల వేతనానికి 72 రెట్లు లేదా2010 వేతన స్కేళ్ళ ప్రకారం

- మూల వేతనం రూ. 13660 /- ల వరకు గరిష్టం గా 5 లక్షలు,
- మూల వేతనం రూ. 21820 /- ల వరకు గరిష్టం గా 7 లక్షలు,
- ఆ పై మూల వేతనం 10 లక్షలు మంజూరు చెయ్యబడుతుంది.

అసలు 240 , వడ్డీ 60 నెలసరి వాయిదా లలో చెల్లించాలి

**వడ్డీ రేటు:** RPS 2010 నందు వడ్డీ రేటు ను సంవత్సరానికి4వ తరగతికి 5 % , ఇతరులకు 5 .5 % గ నిర్ణయించారు

## అడ్వాన్సు పంపిణీ

స్థలం కొనుగులు కొరకు మంజూరు అయ్యే అడ్వాన్సు లో 25 % స్థలం కొనుగులు అగ్రీమెంట్ పూర్తి అయిన తరువాత చెల్లిస్తా రు మిగిలిన మొత్తం స్థలం రిజిస్టర్ సమయంలో స్థలం అమ్మకం దారుకు చెక్కు ద్వారా చెల్లిస్తా రు

స్థలం తో సహా గృహ నిర్మాణం కోసం కూడా అడ్వాన్సు మంజూరు అయ్యే సందర్భంలో పైన తెలిపిన విధంగా మంజూరు ఐన 25 % అడ్వాన్సు డ్రా చేసిన రెండు నెలలలోపు స్థలం కొన్న ధృవీకరణ పత్రాలు సమర్పించాలి. స్థలం ప్రభుత్వానికి తనఖా చేసిన అనంతరం అడ్వాన్సు లో 50 % చెల్లిస్తా రు మిగిలిన 25 % అడ్వాన్సు కప్పు వరకు నిర్మాణం జరిగిన అనంతరం చెల్లిస్తా రు

స్థలం కాకుండా కేవలం గృహ నిర్మాణం కోసం మాత్రమె అయితే స్థలం ప్రబుత్వం పేర తనఖా చేసిన అనంతరం అడ్వాన్సు లో 1 / 3 వంతు, గోడలు నిర్మాణం పూర్తైన తరువాత రెండవ విడతగా 1 / 3 వంతు, నిర్మాణం కప్పు వరకు చేరితే మిగిలిన 1 / 3 వంతు చెల్లిస్తా రు

మరమ్మత్తు లు అదనపు నిర్మాణాల సందర్భం లో ప్లా న్ అంచనా విలువ, ప్రభుత్వం పేరన మర్టిగేజ్ పూర్తైన వెంటనే ఏక మొత్తం గా అడ్వాన్సు చెల్లిస్తా రు

www.apteachers.in

**మంజూరు అధికారం:** ఈ అడ్వాన్సు మంజూరు అధికారం కార్యాలయ అధికారికి జి.వో.131 ఆర్థిక, తేది 19.08.1997 ద్వారా దఖలు పరచబడినది. దరఖాస్తు అందిన వెంటనే కార్యలయాధిపతి వివరాలను శాఖాదిపతి కి తెలిపి బడ్జెట్ విడుదల ఐన తదుపరి చెల్లిస్తారు ఉపాధ్యాయుల విషయంలో డి.ఇ.వో మంజూరు అధికారిగ ఉంటారు.

**దరఖాస్తు చేసే విధానం**

- ఈ అడ్వాన్సు పొంది గృహ నిర్మాణం / కొనుగోలు చేసిన వారు ప్రభుత్వ వసతి నివాసాలకు అర్హులు కారు
- గృహాన్ని కొనుగోలు చేసిన సందర్భం లో అడ్వాన్సు అమ్మకందారునికి చెక్కు / డ్రాఫ్ట్ ద్వారా చెల్లించబడుతుంది.
- రిజిస్ట్రేషన్ తదితర రుసుములకు అడ్వాన్సు నుండి చెల్లించవచ్చును
- సర్వీసు మొత్తం మీద ఒక పర్యాయం మాత్రమె అడ్వాన్సు చెల్లించబడుతుంది. ఐతే మరమ్మత్తు లు/ అదనపు నిర్మాణాల కొరకు మొదట మంజూరు ఐన మొత్తం పూర్తిగా చెల్లించిన తరువాత రెండవ పర్యాయం మంజూరు చేస్తారు
- హుడా / హౌసింగ్ బోర్డుచే గృహ మంజూరు కాబడిన వారికి ఈ అడ్వాన్సు మంజూరు చెయ్యబడదు. అయితే మరమ్మత్తు లు నిమిత్తం ఋణం మంజూరు చెయ్యబడుతుంది.
- దరఖాస్తు దారునితో సమాన వేతనం గల ఉద్యోగి హామిదారుగా ఉండాలి
- అడ్వాన్సు తొలత వివరాలు సేవా పుస్తకంలో నమోదు చెయ్యాలి
- నిబంధనలకు విరుద్దంగా అడ్వాన్సు ఖర్చు చేసినా, దుర్వినియోగం చేసిన అపరాధ వడ్డీ నే కాకుండా సిసి.ఏ నిబంధన ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోబడుతాయ

**వివాహ అడ్వాన్స్**

వివాహ అడ్వాన్స్ ను మొదటగా జి వో 90 తేది 26.3.1070 ద్వారా ప్రవేశ పెట్టడం జరిగింది. 2010 వేతన స్కేల్ లలో జి వో 175 తేది 15.5.2010 ద్వారా పెంపుదల చేయటం జరిగింది

**మంజూరు చేసే మొత్తం**

- పురుష ఉద్యోగుల వివాహం లేదా పురుష లేదా మహిళా ఉద్యోగి కుమారుల వివాహం నాకు 4 వ తరగతి ఉద్యోగులు ఐతే రూ.30000/- లు మిగిలిన వారికి రూ .50000/- లేదా 15 నెలల మూల వేతనం లో ఏది తక్కువ ఐతే అది అడ్వాన్స్ గా మంజూరు చెయ్య బడుతుంది.
- మహిళా ఉద్యోగి వివాహం నాకు లేదా పురుష/ మహిళా ఉద్యోగి కుమార్తె వివాహం నకు, 4 వ తరగతి ఉద్యోగులైతే రూ .50000/- మిగిలిన వారికి రూ. 75000/- లేదా 15 నెలల మూల వేతనం ఏది తక్కువ ఐతే అది అడ్వాన్స్ గా మంజూరు చేయబడుతుంది.
- అసలు 70 వడ్డీ 10 నెలసరి వాయిదా లలో చెల్లించ వలసి ఉంటుంది. వడ్డీ గా నాలుగవ తరగతి ఉద్యోగులు ఐతే సంవత్సరానికి5 % మిగిలిన వారికి 5.5% వాసులు చేయబడుతుంది.

**అర్హత :**

అందరు శాశ్వత ఉద్యోగులు అర్హులు. శాశ్వత వ్రాత పరీక్ష పై నియమించబడిన నాన్ పర్మినంట్ ఉద్యోగులు, జీత నష్టపు సెలవు మినహా మిగిలిన సెలవులలో ఉన్న ఉద్యోగులు అర్హులు. ఉద్యోగి భార్య / భర్త / ఉద్యోగి తల్లి / తండ్రి ఉద్యోగులు ఐతే ఒకరు మాత్రమే అడ్వాన్సు కు అర్హులు. దత్తత తీసుకున్న కుమారుడు / కుమార్తె వివాహమునకు కొన్ని షరతులకు లోబడి అడ్వాన్స్ పొందవచ్చును. సస్పెన్షన్ లో ఉన్న ఉద్యోగి, గతములో మంజూరు ఐన అడ్వాన్స్ బకాయి ఉన్న వారు, మొత్తం జీతం లో ఈ అడ్వాన్స్ సంబంధించి వాయిదాతో కుడా కలిపి 75 శాతం మినహాయింపులు దాటినా వారు అర్హులుకారు

మిగిలిన అడ్వాన్సు వివరములు క్రింది పట్టికలో గలవు

www.apteachers.in

| లోన్ రకము | 2010 PRC ప్రకారం అనుమతించబడే వేతనం స్కేల్ | గరిష్ట పరిమితి | అర్హత / ఇవ్వబడే మొత్తం | చెల్లించవలసిన వాయిదాలు నెలలలో అసలు | వడ్డీ | వడ్డీ రేటు సంవత్సరానికి |
|---|---|---|---|---|---|---|
| మోటర్ కార్ అడ్వాన్స్ | 27,700/- మరియు ఆ పై బేసిక్ పే గల ఉద్యోగులు | 4,50,000 | 15 నెలల బేసిక్ పే లేదా వాస్తవ ఖరీదులలో ఏది తక్కువైతే అది | 135 | 65 | నాలుగవ తరగతి ఉద్యోగులైతే 5% మరియు ఇతరులైతే 5.5% |
| మోటార్ సైకిల్ / స్కూటర్ అడ్వాన్స్ | 11,530/- మరియు ఆ పై బేసిక్ పే గల ఉద్యోగులు | 60,000 | 7 నెలల బేసిక్ పే లేదా వాస్తవ ఖరీదులలో ఏది తక్కువైతే అది | 80 | 16 | |
| మోపెడ్ అడ్వాన్స్ | 11,530/- మరియు ఆ పై బేసిక్ పే గల ఉద్యోగులు మరియు 2 సం. పూర్తి చేసిన అందరు డ్రైవర్ లు వేతనం తో సంబంధం లేకుండా | 25,000 | 7 నెలల బేసిక్ పే లేదా వాస్తవ ఖరీదులలో ఏది తక్కువైతే అది | 60 | 16 | |
| సైకిల్ అడ్వాన్స్ | ఇంతకూ మునుపు మోటర్ కార్/ మోటర్ సైకిల్ / స్కూటర్ అడ్వాన్స్ తీసుకున్నవారు తప్ప అందరు అర్హులే | 5000 | లేదా వాస్తవ ఖరీదులలో ఏది తక్కువైతే అది | 26 | 4 | |
| కంప్యూటర్ అడ్వాన్స్ | 22430/- మరియు ఆపై మూల వేతనం గల వారు అర్హులు (జి.వో.97 తేది.21.05.2011) | 50,000 | లేదా వాస్తవ ఖరీదులలో ఏది తక్కువైతే అది | 135 | 65 | |
| పండుగ అడ్వాన్స్ | నాల్గవ తరగతి ఉద్యోగులు మరియు 13360-38570 లేదా అంతకన్నా తక్కువ వేతన స్కేళ్ళు కలిగిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులు( ఉపాధ్యాయులలో SA తత్సమాన మరియు 12 సంవత్సరాల స్కేలు పొందిన SGT తత్సమాన ఉపాధ్యాయులకు అర్హత లేదు) | 2000<br>3000 | --- | 10 సమాన వాయిదాలలో రికవరీ చేస్తా రు | | వడ్డీ లేదు |
| విద్యా అడ్వాన్స్ | రెండు సంవత్సరాలు సర్వీసు కలిగిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులు అర్హులు అందరు | 5000 | -- | 10 సమాన వాయిదాలలో రికవరీ చేస్తా రు | | వడ్డీ లేదు |

www.apteachers.in

**ఇతర ముఖ్యాంశాలు:**

- ఈ అడ్వాన్సులన్నీ (పండుగ, ఆడపిల్ల వివాహ అడ్వాన్స్ మినహా ) బడ్జెట్ కేటాయింపులకు లోబడి ఉంటాయి
- నిర్ణయించిన మేరకు, నిర్ణయించిన సమయంలో వినియోగించకపోతే అపరాధ రుసుము విధించబడుతుంది.
- వివాహ అడ్వాన్స్ కొరకు వివాహంనకు 2 నెలల ముందే దరఖాస్తు చేసి ఉంటె తరువాత కుడా డ్రా చేయవచ్చు
- వివాహంనకు ఆరు నెలలు లేదా అంతకు సమయం తక్కువ నుండి మాత్రమే దరఖాస్తు లు అంగీకరిస్తారుదరఖాస్తు ను ఫారం- 1 లోను, అగ్రిమెంటును ఫారం - 2 లోను సమర్పించాలి.
- ఉద్యోగి జీతంలో తక్కువ కాని జీతం పొందుతున్న, అడ్వాన్స్ పూర్తిగా రికవరీ జరిగే వరకు పదవీ విరమణ చేయని మరొక ఉద్యోగి తో కలిసి వ్యక్తిగత సెక్యురిటి బాండ్ ఫారం - 3 లో సమర్పించించిన అనంతరం అడ్వాన్స్ చెల్లించబడుతుంది. డ్రా చేసిన తేది నుండి మూడు నెలలలోపు వినియోగించి వినియోగ ధృవపత్రం ఫారం - 4 లో సమర్పించాలి.
- వివాహం ఐన మరుసటి నెల లేదా అడ్వాన్స్ డ్రా చేసిన మూడవ నెల ఏది ముందైతే ఆ నెల నుండి రికవరీ ప్రారంభించబడుతుంది ముందు అసలు, తరువాత వడ్డీ రికవరీ చేస్తారు
- అన్ని అడ్వాన్స్ లకు సాధారణంగా జిల్లా, ప్రాంతీయ కార్యలయదిపతులు మంజూరు అధికారులుగా ఉంటారు. ఉపాధ్యాయులకు సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి మంజూరు అధికారి గా ఉంటారు అయితే కారు అడ్వాన్స్ కు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడుకేషన్ మంజూరు అధికారిగా ఉంటారు.
- పండుగ అడ్వాన్స్ లకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని పండుగలకు మతం తో సంబంధం లేకుండా అడ్వాన్స్ పొందవచ్చు. అయితే జాతీయ పర్వదినాలకు మాత్రం వర్తించదు.
- పండుగ అడ్వాన్స్ లు ఉపాధ్యాయులకు మండల విద్యా శాఖాధికారి మంజూరు అధికారిగా ఉంటారు.
- పండుగ అడ్వాన్స్ లు నాలుగవ తరగతి ఉద్యోగులకు రూ.2000/- మిగిలిన వారికి రూ.3000/- మంజూరు చేయబడుతుంది.
- ఉద్యోగి మరణించిన సందర్భం లో పండుగ అడ్వాన్స్, వివాహ అడ్వాన్స్, విద్యా అడ్వాన్స్ తాలూకు రికవరీ లు రద్దు చెయ్యబడుతాయి

With Best Compliments from

:

MD. ZAKIR ALI & K. GANGADHAR

www.apteachers.in www.gangadhar.in

www.utfvsp.tk

www.apteachers.in

www.apteachers.in